


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

కుప్పంలో వైసీపీ నేతల సైకో చేష్టలు. పరస్పర దాడులు విస్తుగొలుపుతున్నాయి. హింసతో, వికృత చర్యలతో కుప్పం ప్రశాంతతను నాశనం చేస్తున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలి అంటే, లా అండ్ ఆర్డర్ విషయం లో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# తెలుగుజాతి 'బ్రహ్మోత్సవం'





రాజమహేంద్రవరం లో నేడు, రేపు టిడిపి మహానాడు

శకపురుషుని శతజయంతి వేడుకల ముగింపు ఉత్సవం

చంద్రబాబు, లోకేష్ లు మూడు రోజుల పాటు రాజమహేంద్రవరంలోనే మకాం

గత కొద్దిరోజులుగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు

పసుపుమయం అయిన రాజమహేంద్రవరం

మహానాడు తీర్మానాలపై పొలిట్ బ్యూరోలో చర్చ

మహానాడు అతిధులకు గోదావరి రుచులతో ఆతిథ్యం

ఒకరోజు ముందుగానే జనసంద్రంగా మారిన జాతీయ రహదారి

బస్సులు నిరాకరణతో కార్యకర్తల్లో పెరిగిన కసి, పట్టుదల

గోదావరిలో పడవల ద్వారా తరలివస్తున్న ప్రజానీకం





తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు రంగం సిద్ధమైంది. ప్రతి ఏటా తెలుగుదేశం పార్టీ మహానాడును పార్టీ శ్రేణులు ఒక పండుగలా జరుపుకోవటం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది మహానాడుతో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి కలసి రావటంతో అది బ్రహ్మోత్సవంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారంతా ఈ మహానాడును గత కొద్దిరోజులుగా తమ ఇంటిపండుగగా జరుపుకుంటున్నారు. ఆ క్రమంలోనే తుది ఘట్టంగా 27,28 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే మహానాడుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహానాడు కేవలం తెలుగుదేశం పార్టీకే కాదు, యావత్ తెలుగుజాతికే పండుగ. శకపురుషుని శతజయంతి వేడుకలసందర్భంగా జరిగే ఈ బ్రహ్మోత్సవానికి రాజమహేంద్రవరంలో భారీ ఎత్తున

IIలో

చైతన్యరథం

# టిడిపి జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అయింది. మహానాడు సందర్భంగా 27 వ తేదీన పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరుగనున్నది. ఇందుకు సంబంధించి ఎన్నికల కమిటీని శుక్రవారం ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నక్కా ఆనందబాబు, రావుల చంద్రశేఖర రెడ్డి, కాలువ శ్రీనివాసులు, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ ఎం డి ఫరూక్ లను ఎన్నికల కమిటీ సభ్యులుగా నియమించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ

**షెడ్యూల్ జారీ చేసిన ఎన్నికల కమిటీ**

**6గురు సీనియర్ నాయకులతో**

**ఎన్నికల కమిటీ ఏర్పాటు**

**సాయంత్రం 4 గంటల తర్వాత ఫలితాల ప్రకటన**

అధ్యక్ష పదవికి ఎన్నికల షెడ్యూల్ ఈ క్రింది విధంగా వుంది. 27 వ తేదీ ఉదయం 10 గంటలకు .. ఎన్నికల అధికార్లచే పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికల ప్రకటన జారీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ....

నామినేషన్ ల స్వీకరణ

మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు ...

నామినేషన్ ల పరిశీలన, ఆమోదిత నామినేషన్ ల ప్రకటన. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు ...

నామినేషన్ ల ఉపసంహరణ, అధ్యక్షుల జాబితా ప్రకటన

మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ... ఓటింగ్ (ఎన్నికలు).

సాయంత్రం 4 గంటల తర్వాత ఎన్నికల ఫలితాల ప్రకటన



మహానాడు సందర్భంగా రాజమహేంద్రవరంలో శుక్రవారం రాత్రి టీడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం











# మహానాడుకు సర్వం సిద్ధం
















# తెలుగుజాతి బ్రహ్మోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేశారు. రాజమహేంద్రవరం నగరమంతా పసుపు మయం అయింది. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు ఒక రోజుముందుగానే శుక్రవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గత కొద్దిరోజులుగా రాజమహేంద్రవరం లోనే మకాం చేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. చెన్నై, కోల్ కత్తా జాతీయ రహదారితో పాటు రాజమహేంద్రవరం కు దారి తీసే రహదారులన్నీ పసుపుమయం అయ్యాయి. ఒకరోజు ముందునుంచే జనప్రవాహం రాజమహేంద్రవరం వైపు పరవళ్ళు తొక్కసాగింది.చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ మహానాడును నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి వద్ద ఈ మహానాడుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు సైతం మూడు రోజుల పాటు మహానాడు జరిగే సభా ప్రాంగణంలోనే వుండేవిధంగా వసతి ఏర్పాట్లు చేశారు. మహానాడు లో 28 వ తేదీన జరుగనున్న బహిరంగ సభకు దాదాపు 10 నుంచి 15 లక్షల వరకు ప్రజానీకం హాజరుకాగలరని అంచనా వేస్తున్నారు. తొలిరోజు శనివారం 10 నుంచి 15 వేలమందితో ప్రతినిధుల సభ నిర్వహించనున్నారు. మహానాడుకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకానికి ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా అన్నీ జాగ్రత్తలు పాటిస్తూ సౌకర్యాలు ఏర్పరచారు. రక్తదానం శిబిరం, ఫోటో ఎగ్జిబిషన్, ప్రెస్ గ్యాలరీ, భోజనశాలలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాలనుంచి హాజరయ్యే ప్రతినిధులకు గోదావరి రుచులు చూపించేవిధంగా వంటకాలు సిద్ధం చేస్తున్నారు. నెల రోజుల ముందుగానే రాజమహేంద్రవరం లోని హోటళ్లు, కళ్యాణ మండపాలు, గెస్ట్ హౌస్ లు అన్నింటిని తెలుగుదేశం నాయకులు బుక్ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి వాటిల్లో వసతి కల్పిస్తారు. మహానాడు ప్రాంగణంతో పాటు జాతీయ రహదారి వెంబడే ఇరువైపులా భారీ హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు, కటౌట్ లు ఏర్పాటు చేశారు. పార్టీ పథకాలు, తోరణాలతో రాజమహేంద్రవరం నగరమంతా పసుపు కళ సంతరించుకున్నది.





### కీలక తీర్మానాలు

మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ పలు కీలక తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు. రాజమహేంద్రవరం లో శుక్రవారం సాయంత్రం పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో తీర్మానాలపై చర్చించి ఆమోదించనున్నారు. వాటిని శనివారం జరిగే ప్రతినిధుల సభలో ప్రకటించనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని పార్టీ అధినేత కొన్ని కీలక ప్రకటనలు చేయగలరని భావిస్తున్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా అన్ని వర్గాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. దైనందిన జీవనం భారంగా పరిణమించింది. ఉద్యోగ, ఉపాధి రంగాలు కుదేలై భవిష్యత్ అంధకారంగా మారింది. అంతేగాకుండా రాష్ట్రంలో అభివృద్ధి మృగ్యమై మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. వీటన్నింటికి తోడు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో నైరాశ్యంలో మగ్గిపోతున్న రాష్ట్ర ప్రజానీకం తెలుగుదేశం పార్టీ పై కొండంత ఆశతో ఎదురుచూస్తోంది. తెలుగు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు ఈ మహానాడు వేదికగా ఒక భరోసా ఇవ్వనున్నారు. అంతేగాక రాష్ట్ర భవిష్యత్, అభివృద్ధి ప్రణాళిక, వివిధ వర్గాలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై చంద్రబాబు కీలక ప్రకటన చేసే అవకాశముందని భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మహానాడులో చేయనున్న తీర్మానాలు, కీలక ప్రకటనలపై దేశవ్యాప్తంగా వున్న అన్ని రాజకీయ పార్టీలు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి.

### కార్యకర్తల్లో పెరిగిన కసి, పట్టుదల

మహానాడు సభకోసం ఆర్టీసీ బస్సులను కేటాయించాలని టిడిపి నాయకత్వం చేసిన విజ్ఞప్తిని అధికారయంత్రాంగం తోసిపుచ్చింది. అద్దె ప్రాతిపదికపై ఆర్టీసీ బస్సులు కేటాయించకుండా అడ్డుకున్న వైసీపీ నాయకులు చివరకు ప్రయివేటు బస్సులు, స్కూలు బస్సులను సైతం ఇవ్వకుండా వారిని బెదిరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అంతేగాకుండా మహానాడు సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్ లపై వైసీపీ నాయకులు వారి పార్టీకి సంబంధించినవి ఏర్పాటు చేయటం వివాదాస్పదం అయింది. వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా టిడిపి శ్రేణులను రెచ్చగొడుతున్న వాతావరణం కనిపిస్తోంది. గత ఏడాది ఒంగోలులో జరిగిన మహానాడులో సైతం ఇదే విధమైన పరిస్తితి ఏర్పడింది. తాజాగా అవే సంఘటనలు పునరావృతం కావటంతో కార్యకర్తలలో మరింత కసి, పట్టుదల పెరిగింది. రైళ్లు, విమానాలు, సొంత వాహనాలుతో పాటు ద్విచక్ర వాహనాలపైనా రాజమహేంద్రవరం కు తరలి వస్తున్నారు. గోదావరి పరిసర ప్రాంతవాసులు ఎడ్లబండ్ల పైన సైతం 28 వ తేదీన జరుగనున్న సభకు తరలివచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అదేవిధంగా గోదావరికి ఇరువైపులా వున్న దూర ప్రాంత ప్రజలు పడవలు, లాంచీలపై మహానాడుకు పెద్దఎత్తున తరలిరావటం సామాన్య ప్రజానీకంలో వున్న ఆసక్తికి దర్పణం పడుతుంది.







# మహానాడు ఏర్పాట్లు పరిశీలించిన చంద్రబాబు నాయుడు













# అంతఃపుర కుట్ర బయటపడుతుందనే ..

**సిబిఐ తాజా ప్రస్తావనతో జగన్ పాత్ర బహిర్గతం**
**దేరా బాబా ఎపిసోడ్ ను తలపిస్తున్న**
**అవినాష్ అరెస్టు వ్యవహారం**
**మహానాడు తీర్మానాలపై చర్చ**



వైఎస్ వివేకా హత్య కేసుకు సంబంధించి సిబిఐ దాఖలు చేసిన తాజా అఫిడవిట్ లో జగన్ పాత్ర బహిర్గతం అయింది. అందుకే ఇంతకాలం సిబిఐకి సహకరించకుండా పోలీసులను అడ్డుపెట్టుకున్నారు. అంతఃపుర కుట్ర బయటపడుతుందనే ఇంతకాలం అవినాష్ అరెస్టు కాకుండా చూసుకున్నారు అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. మహానాడు సందర్భంగా రాజమహేంద్రవరంలో శుక్రవారం రాత్రి జరిగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించారు. వివేకా హత్య కేసులో జగన్ పేరు సిబిఐ ప్రస్తావించటం పై పొలిట్ బ్యూరో లో సుదీర్ఘంగా చర్చించారు. వివేకా హత్య కేసులో జగన్ పాత్ర జగమెరిగిన సత్యం అని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. అందుకే కేసును ఎన్నో మలుపులు తిప్పుతున్నారన్నారు. సమావేశంలో పార్టీ న్యాయవిభాగం సభ్యులు వివేకా హత్య నేపధ్యంలో జరిగిన కోర్టు వాదనల గురించి సవివరంగా వివరించారు.



అవినాష్ రెడ్డి అరెస్టు కాకుండా ఉండేందుకే మరో డేరాబాబా ఎపిసోడ్ ను తలపిస్తున్నారని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది.

అదేవిధంగా మహానాడు సందర్భంగా వివిధ అంశాలపై పార్టీ ప్రవేశపెట్టనున్న తీర్మానాల గురించి పొలిట్ బ్యూరో సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పొలిట్ బ్యూరో సభ్యుల అభిప్రాయాలకు అనుగుణంగా స్వల్ప మార్పులు చేపట్టారు. 27,28 తేదీలలో జరుగనున్న వివిధ సెషన్ లలో తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. అనంతరం జరుగనున్న బహిరంగ సభలో చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేసే అవకాశం వుందని భావిస్తున్నారు. దీంతో ఆయా అంశాలపై పొలిట్ బ్యూరో లో చర్చించారు. సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ లతో పాటు పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొన్నారు.










రైతు ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు కృషి చేయాలి. ఉద్యమం సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించేలా చూడాలి.

– కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే




## ఎన్‌ఆర్‌ఐ టిడిపి యూఎస్‌ఏ ఆధ్వర్యంలో న్యూయార్క్ 'టైమ్ స్క్వేర్'లో రోజంతా 'ఎన్టీఆర్' ప్రకటన !

'అన్న ఎన్టీఆర్' శత జయంతిని పురస్కరించుకుని 'ఎన్నారై టీడీపీ-అమెరికా' ఆధ్వర్యంలో ఈ నెల 27 అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు అంటే. ఎన్టీఆర్ పుట్టిన రోజు 28వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ ప్రకటన డిస్ ప్లే కానుంది.'అన్న ఎన్టీఆర్' విభిన్న క్యారెక్టర్లను ఈ డిస్ ప్లే పై ప్రదర్శించనున్నారు. ప్రతి 4 నిముషాలకు ఒకసారి 15 సెకన్ల చొప్పున ఈ ప్రకటన ప్రసారం కానుంది. రోజు రోజంతా ఇలా 'అన్న ఎన్టీఆర్' చిత్రమాలికను ప్రకటన రూపంలో డిస్ ప్లే చేయడం, అత్యంత ఖరీదైన వ్యవహారమైన 'టైమ్ స్క్వేర్'లో ఇలా ఒక వ్యక్తి కోసం, ప్రకటనను భారీ ఖర్చుతో ఏర్పాటు చేయడం రికార్డుగా మారనుంది. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన 'టైమ్ స్క్వేర్'లో ఎన్నారై టీడీపీ నేతలు. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని ఏర్పాటు చేస్తున్న ఈ ప్రకటన ద్వారా 'అన్న ఎన్టీఆర్' కీర్తి మరింత ప్రాచుర్యం లోకి రానుందని అంటున్నారు పరిశీలకులు. ప్రపంచంలో ని 'అన్న ఎన్టీఆర్' అభిమానులంతా ఈ ప్రకటనను చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రకటనను స్థానిక ఎన్నారై టీడీపీ నాయకులు 'విద్య గారపాటి' సమన్వయ పరుస్తున్నారు. 200 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పు!! అమెరికాలో అత్యంత ఖరీదైన ప్రాంతం న్యూయార్క్ లోని 'టైమ్ స్క్వేర్'లో కోట్లకు పడగలెత్తిన వారు ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. అలాంటి చోట ఔట్ డోర్ ప్రకటనలు ఇవ్వాలంటే.సెకన్ల వ్యవధికి సైతం భారీ స్థాయిలో ఖర్చవుతుంది. ఇలాంటి ప్రాంతంలో ఇప్పుడు 'అన్న ఎన్టీఆర్' కొలువుదీరనున్నారు. ఎన్నారై టీడీపీ అమెరికా కో-ఆర్డినేటర్ 'జయరాం కోమటి' నేతృత్వంలో 'టైమ్ స్క్వేర్'లో నిలువెత్తున 'అన్న ఎన్టీఆర్' చిత్రమాలిక అచ్చెరువొందేలా. కనుల విందు చేయనుంది. 200 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పుతో ఈ ప్రకటన ఏర్పాటు చేయనున్నారు. నిజానికి సెకన్ కు భారీగా వసూలు చేసే ఈ ప్రాంతంలో. ఏకంగా 24 గంటల పాటు 'అన్న ఎన్టీఆర్' ప్రకటనను ఏర్పాటు చేయడం సంచలనమనే చెప్పాలి.

## మహానాడును జయప్రదం చేయండి : బుడుమూరి గోవింద్

ఈనెల 27, 28 తేదీల్లో రాజమండ్రి లో జరిగే మహానాడును విజయ వంతం చేయాలని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు 9వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ అందరిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మహానాడు విజయ వంతం చేసేందుకు ప్రజల్లో, తెలుగు దేశం కార్యకర్తల్లో మంచి ఉత్సాహం కనబడుతోందనీ అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అఖండ విజయం సాధించేందుకు మహానాడు వేదికగా ఆయన పేర్కొన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని గోవింద్ గారు ఘాటుగా విమర్శించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగునున్న మహానాడు ను జయప్రదం చేసేందుకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని గోవింద్ గారు కోరారు. మహానాడు విజయవంతం చేయ డం ద్వారా అప్రజా స్వామిక పద్ధతు ల్లో పరిపాలన చేస్తున్న జగన్ కు ఘాటైన సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. సీఎం జగన్ రెడ్డిని గద్దె దింపడమే లక్ష్యంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నారా,నందమూరి అభిమానులు ప్రజలను చైతన్యవంతం చేయాలని గోవింద్ సూచించారు.




## సమస్యల పరిష్కారం కోసం జరిగే రైతాంగ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి : కనకమేడల రవీంద్రకుమార్

అన్ని పంటలకు డాక్టర్ స్వామి నాథన్ సూచించిన C2 + 50% ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, కోరుతూ రైతాం గం చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వివిధ రైతుసంఘాల నాయకులు టీడీపీ రాజ్యసభ సభ్యు లు కనకమేడల రవీంద్ర కుమార్‌ని విజయవాడలో కలిసి రైతు సంఘాల తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు మాట్లా డుతూ నేడు భారత రైతాంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కోసం"సంయుక్త కిసాన్ మోర్చా" మరో దీర్ఘకాలిక పోరాటా నికి సమాయత్తం అవుతుందని, ఈ పోరాటంలో పార్లమెంట్ పరిధిలో ఉన్న మొత్తం రైతాంగ ప్రతినిధిగా రైతులకు మద్దతు ఇవ్వాలని రవీంద్ర కుమార్‌ను కోరారు. రైతాం గం కోరుతున్న సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటులో మీ వాణిని వినిపిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. రైతాంగం జరిపే ఈ ఉద్యమంలో మీరు ప్రత్యక్ష భాగ స్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.



## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : కోళ్ళ లలితకుమారి

గత రెండు రోజులుగా అనూహ్యంగా వీచిన ఈదురుగాలులకు మరియు పిడుగులకు నష్టపోయిన రైతులకు పంటకు మరియు పశువులకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి డిమాండ్ చేశారు. శుక్రవారం లక్కవరపుకోటలోని వారి నివాసంలో కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత రెండు రోజులుగా నియోజకవర్గంలో ఈదురుగాలులు మరియు పిడుగులు అధికంగా వేయడంతో బీభత్సం సృష్టించి రైతుల యొక్క పశువులు, మామిడి, అరటి తోటలు ధ్వంసమై తీవ్రంగా నష్టపోయారని అలాంటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే చెల్లించి, ఆదుకోవాలని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులకు హితవు పలికారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



అమరావతి లో పెదలకు సెంటు పట్టాల పై హడావుడి. పట్టా తీసుకునే వాళ్ళు ఏం చేయాల మాకు పట్టా ఉంది అని చెప్పేసి సంతోష పడాలా? బ్యాంకు లోన్ ఇవ్వ కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వదు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కట్టదు.
– నక్కా ఆనంద్‌బాబు, మాజీ మంత్రి

## అబద్ధాలకు ఐకాన్‌గా కనబడుతున్న జగన్ : ధూళిపాళ్ల



ఎన్నికల ముందు ప్రజలను ముద్దులతో ముంచెత్తిన ముఖ్య మంత్రి ఎన్నికల తరువాత అబద్ధాలు ఐ కాన్ గా కన బడుతున్నాడని టీడీపీ ధూళిపాళ్ల నరేంద్ర పీసీ అన్నారు. గుంటూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ 2024 తర్వాత జగన్ పదవిని కోల్పోయిన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేయాలనే క్రూర నాటకంలో భాగమే పేదల ఇళ్ల స్థలాల నాటకం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అమరావతిని ఎడారి అన్నవాడు ఎక్కడెక్కడి వారిని తీసుకువచ్చి ఆ ఎడారిలోనే పేదలకు ఇళ్ళు అంటూ మోసం చేస్తున్నాడన్నారు. రాజకీయ దురుదేశ్యం తోనే 50వేల మంది పేదలను బలి పశువులను చేసి రాజకీయ క్రీడతో అమరావతి రాజధాని సర్వనాశనం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది ప్రజా ధనం దుర్వినియోగం చేయ డానికే సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ కూడా లెక్కచేయ కుండా భూములు పందేరాం మొదలు పెట్టారు. అధికా రంలోకి వచ్చి రాగానే ఊసరవెల్లి మాదిరి గా రంగులు మారుస్తూ రంగుల ప్రపంచం చూపిస్తూ ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి తన సభ లో మూడు అప్ప న్స్ ఇచ్చారని, డబ్బులు ఇస్తాం అని, అకౌంట్స్ లో వేస్తా మని, ప్రభుత్వ మే కట్టి ఇస్తుందని చెప్ప డం చూస్తే విడ్డు రంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో కూడా ఇలానే చెప్పి లక్షలాది మంది ఇల్లులేని పేదలను మోసంచేసిన సంగతి మరచిపోయారా సీఎం గారు అని ప్రశ్నించారు. గుంటూరు టీడీపీ పార్టీ కార్యా లయంలో ధూళిపాళ్ల నరేంద్ర, దాసరి రాజా మాస్టర్, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్ పాల్గొన్నారు.

## చంద్రబాబు రూ.27లక్షల చెక్కును అందజేసిన కోవెలమూడి



తెలుగుదేశంపార్టీ మహానాడు సందర్భంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని శుక్రవారం వారి నివాసంలో కలిసి 27 లక్షలు రూపాయల చెక్కుని పార్టీకి విరాళంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఇచ్చారు. గత కొన్ని సంవత్సరా లుగా ప్రతి మహానాడుకి ఇదే విదంగా విరాళాన్ని ఇస్తూ, పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ పార్టీ పట్ల అంకితభావంతో ఉన్న రవీంద్రని చంద్రబాబు నాయుడు అభినందించారు.





రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుతున్న పొలిట్ బ్యూరో సమావేశంలో పాల్గొనేముందు., సుధీర్ఘ విరామం తరువాత ఆప్యాయంగా పలకరింపు చేసుకొని, ఆత్మీయ అలింగనం చేసుకొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు.

## మహానాడుకు వేలాదిగా తరలిరండి : సత్యప్రభ



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం లో ఈనెల 27, 28 తేదీల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ టీడీపీ శ్రేణులను కోరా రు. మహానాడును విజయవంతం చేయడం లో భాగంగా ప్రత్తిపాడు మండలం పెదశం కర్ల పూడి గ్రామంలో టిడిపి కార్యాలయంలో ఏలేశరం, ప్రత్తిపాడు మండలాల టిడిపి నాయకలు, కార్యకర్తల సమావేశం నిర్వహిం చడం జరిగింది. ముందుగా పార్టీ నాయ కులుతో కలిసి సత్యప్రభ చలో రాజమ హేంద్రవరం మహానాడు గోడ పత్రికను విడుదల చేసి, ప్రదర్శన చేశారు. గ్రామా లలో గోడ పత్రికలు అంటించడం ద్వారా మహానాడు గురించి ప్రచారం చేయాలని ఆమె కోరారు. అనంతరం ఆమె మాట్లాడు తూ మహానాడును విజయ వంతం చేయ డంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావా సులుగా మనపై అధిక బాధ్యత ఉందని ఆ విషయం దృష్టిలో పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని ఆమె పార్టీ శ్రేణులను కోరారు.

## మహానాడును విజయవంతం చేయాలని టిడిపి నేతల పిలుపు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు ఆధ్వర్యంలో రేపు రాజమహేంద్రవరంలో జరగబోయే మహానాడుకు హాజరుకానున్నారు.

గురజాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులకు గురజాల మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు మహానాడు విజయవంతం కావాలనే పిలుపు మేరకు విచ్చేయనున్నారు.

రాజమహేంద్రవరంలో రేపు జరగబోయే మహానాడుకు తరలి వెళ్లిన పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దియా శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు దియ్య రామకృష్ణ ప్రసాద్ మరియు దియ్య యూత్ పాల్గొననున్నారు.

తదనంతరం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ బాయ్ (చపాతి బాజీ) తన ద్విచక్ర వాహనంతో ర్యాలీగా పిడుగురాళ్ల నుంచి రాజమహేంద్రవరం వరకు బయలుదేరుతున్న సందర్భంగా పిలుపునిచ్చారు. పిడుగురాళ్ల పట్టణ టిడిపి శ్రేణులు అందరూ కలిసి ముందుగా పిల్లట్ల రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఊపి ప్రయాణం సాఫీగా జరగాలని మహానాడు విజయవంతం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పట్టాలిస్తున్నామని హడావుడి చేయడం హాస్యాస్పదం : నక్కా ఆనంద్‌బాబు



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిలో పేదలకు పట్టాలు అని హడావుడి చేస్తున్నాడు ఇది చూస్తుంటే చాలా హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు.

గుంటూరు -మంగళగిరి- విజయవాడ లో ఉన్నటువంటి పేదలకు అమరావతిలో పట్టాలిస్తానంటున్నాడు నిన్నటి వరకు వీళ్ళ మంత్రులు అమరావతిని స్మశానము ఎడారితో పోల్చారు అక్కడ ఉన్న కట్టడాలు గ్రాఫిక్స్ అని చెప్పి చెప్పారు ఎడారిలో ఈరోజు పేదలకు పట్టాలు అంటూ హడావిడి చేస్తున్నాడు. పేదల గురించి వైసిపి వాళ్లు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది తాడేపల్లి ముఖ్యమంత్రి నివాసం వద్ద ఉంటున్న పేదలను బలవంతంగా ఖాళీ చేయించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. ఇడుపులపాయలో దళితుల అసైన్డ్ భూములు వేల ఎకరాలు వీళ్ళ కబ్జాలో ఉన్నది ప్రజలందరికీ తెలిసిందే ఇటువంటి వ్యక్తులు పేదల గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు.కోర్టు చాలా క్లియర్ గా చెప్పింది మీరు ఇచ్చే పట్టాలు కోర్టు తీర్పుకు లోబడి ఉండాలి తర్వాత జడ్జిమెంట్ తేడా వస్తే అని చెప్పారు ఇవన్నీ తెలిసి కూడా ఎవరిని మోసం చేద్దాం అని చెప్పేసి 50,000 పట్టాలు 60 వేలు పట్టాలు ఇస్తున్నామని చెప్పేసి చెప్పుకుంటున్నారన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అమరావతిపై కక్షతో రాష్ట్ర ప్రయోజనాల్ని పణంగా పెట్టడాన్ని ఏమనాలి? భూములతో రాజకీయాలా? 4 ఏళ్లుగా ఒక్క ఇటుకా పేర్చలేదు. అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించలేదు. ప్లాట్లు అభివృద్ధి చేయలేదు. రాజకీయాల కోసమే కార్యక్రమాలు అంటున్న రైతుల, దళిత సంఘాల మాటలు వినబడుతున్నాయా? - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి







# మహానాడు యాత్ర వైసీపీ పాలనకు అంతిమయాత్ర

## ప్రత్యేక అలంకరణతో నరసరావుపేట నుండి మహానాడుకు బయలుదేరిన ట్రాక్టర్

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు పండుగకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు వినూత్న రీతిలో ట్రాక్టర్కు ప్రత్యేక అలంకరణ చేసి పూలదండలు,ఫ్లెక్సీలతో రాజమండ్రిలో జరగబోయే మహానాడుకు ట్రాక్టర్ ను పంపారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబుని ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ రాజమండ్రిలో జరగబోయే మహానాడు పండుగకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త విధిగా పాల్గొని జగన్ రెడ్డి పాలన పై ఉన్న వ్యతిరేకతను తెలపాలని పిలుపునిచ్చారు. సైకో పాలన అంతానికి మహానాడు వేదికగా మారాలన్నారు. జగన్ రెడ్డికి ఓటమిభయం పట్టుకుందని మహానాడుకు ప్రజలు వెళితే వైసీపీ నేతల అవినీతి,అక్రమాలు బయటపడతాయని మీటింగుకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా బస్సులను రద్దు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు.ఎన్ని అడ్డంకులు సృష్టించిన మహానాడు జరిపి తీరుతామని రాష్ట్ర ప్రజల మహానాడు యాత్ర వైసీపీ అధికారానికి అంతిమయాత్రాయుగా మారబోతుందని ఎద్దేవా చేశారు.తరలు దాము రండి మనం మహానాడుకు రాష్ట్రంలో రౌడీ పాలన అంతం చేయడానికియని టీడీపీ నాయకులు,కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, మాజీ కౌన్సిలర్లు కొప్పూరు బాబు, కొర్నేపాటి సంజీవ్ రావు, రాష్ట్ర రైతు కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు, జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి చింతిరాల బాలు, జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు, ఎస్సీ నాయకులు మల్లవరపు శ్యామ్, బాషా, నియోజకవర్గ ఎస్సీ అధ్యక్షులు గిద్దల వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల హరికృష్ణ పొత్తూరి శ్రీనివాస్ రావు, బంగారం తదితరులు పాల్గొన్నారు.

# 28న విజయవాడలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

పటమట ఆర్టీసీ కాలనీలో శుక్రవారం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ సభ్యులు తూమాటి ప్రేమ్నాథ్ , కోనేరు బసవేశ్వరరావు, గుత్తికొండ శ్రీరామ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు నగరంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఎన్టీఆర్ చేసిన కృషిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ నెల 28వ తేదీల సాయంత్రం ఐదు గంటలకు మొగల్రాజపురంలోని సిద్దార్థ అకాడమి ఆడిటోరియంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముందు ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, ఎన్టీఆర్ చిత్రాల దృశ్యమాలిక పుస్తకావిష్కరణ, ప్రముఖులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్టీఆర్ సందేశాన్ని, సిద్ధాంతాన్ని, ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలు భావితరాలకు అందించాల్సి అవసరం ఉందన్నారు. ఈ సిద్ధాంతం చాలా ప్రత్యేకమైందన్నారు. వందలో 80 మంది పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉంటారని, వారికి సంక్షేమం చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని భావించారని తెలిపారు. సబ్సిడీలు పేద ప్రజలకే కానీ సంపన్నులకు కాదని ఖరాఖండిగా చెప్పారన్నారు. 1982 కు ముందు దేశంలో, రాష్ట్రంలో రామారావు చేసినన్ని విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు ఎవరు చేయలేదన్నారు. 1982 తరువాత ప్రతి ముఖ్యమంత్రి, ప్రతి రాష్ట్రము కూడా ఆయన అనుసరించిన బాటలోనే నడుస్తున్నారని తెలిపారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' విజయవంతం కావడం అభినందనీయం

## విజయవాడ పార్లమెంట్‌లో 1,70,000 సమస్యలు గుర్తించామని వెల్లడించిన నెట్టెం రఘురామ్






తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని గ్రామాలు/వార్డులు/ డివిజన్‌లలో విజయవంతంగా పూర్తి చేయడం చేయడంపై పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అభినిందివారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ శ్రేణుల కృషిని నెట్టెం రఘురామ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలను నేరుగా వారి ఇళ్ల వద్ద కలసి వారి సమస్యలను జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను నమోదు చేయడం జరిగింది. మైలవరం, నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల నుంచి ప్రజల వద్ద నుంచి సేకరించిన సమస్యల మొత్తం వివరాలు 1,70,000 ఫారాలను మహానాడు వేదిక వద్దకు పంపించడం జరిగిందన్నారు. సమ్యల నమోదుకు పార్టీ కేటాయించిన ప్రత్యేక నెంబర్‌కు మిస్డ్‌కాల్ రూపంలో నమోదు చేశామన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపట్ల పెద్దఎత్తున తీవ్ర వ్యతిరేకత ఉందనే విషయం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైందని.. వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



# నాయి బ్రాహ్మణులను జగన్ మరిచారు

కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయం నందు జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరావు సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణులను మోసం చేస్తున్నారని, కార్పొరేషన్ కు నిధుల కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు చేయూత పేరుతో కేవలం 10 వేల రూపాయలు సంవత్సరానికి ఇచ్చి చేతులు దులుపుకుంటూ ఉందని తెలిపారు. షాప్ లో పనిచేసే వర్కర్ జీతం కన్నా ప్రభుత్వం ఇచ్చే చేయూత మొత్తం తక్కువని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులలో అవహులైన వారిని గుర్తించి దేవాలయాల నందు నాలుగో తరగతి ఉద్యోగులుగా చేర్చుకోవాలని తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



> ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని ఈనెల 27 28 తేదీలలో రాజమండ్రిలో నిర్వహించే కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు భారీగా హాజరు కావాలి
>
> - సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

# జగన్ కుట్రకు రూపం రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాలు: కన్నా







తెలుగువాడి సత్తాచాటి అనతికాలంలోనే అధికారంలోకి వచ్చి పేదలకోసం పోరాటం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ పేదబడుగు బాలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించి రాజకీయ సమానత్వాన్ని చాటిన ఘనుడు ఎన్టీఆర్‌అని గుంటూరు మినీ మహానాడులో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమ గీతం పాడటానికి ప్రజలు కార్యకర్తలు ఇంకా సంవత్సరం పాటు పోరాటం చేయాలి. ముఖ్యమంత్రి జగన్ రాజధానిలో రాక్షస క్రీడపేరుతో పేదల ఇళ్లస్థలాలను ఇవ్వడమే జగన్ నేర చరిత్రకు నిదర్శనం రాజధానిని సర్వనాశనం చేసి అమరావతిని చంపటానికి ఇళ్ల స్థలాల నాటకమే జగన్ కుట్రకు రూపం రాజధానిలో పేదలకు ఇళ్లస్థలల పేరుతో మోసం చేయడానికి సభను పెట్టారు. రాజధానిలో పేదలకు ఇళ్లస్థలల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఏమిటో అందరూ గమనించాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం దిక్కరించే స్థాయికి ముఖ్యమంత్రి వెళ్లడం చూస్తే ఆవేదన కలుగుతుంది. నవంబర్ నెలలో రాష్ట్రంలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైసీపీలా పదవిపై రాకని ప్రేమ తానొక్కడే చూపిస్తున్నట్లుగా నాటకం ఆడుతున్నారు. పేదల సంక్షేమం పేరుతో దోపిడీకి తీసిన దరిద్రుడు జగన్. జగన్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసింది మొదలు పేదల రక్తాన్ని తాగుతున్న నరరూప రాక్షసుడు. పన్నుల మోత, నిత్యావసర వస్తువుల మోత, కరంటు చార్జీల మోత మోతలమీద మోతలు పేదలపై మోగిస్తున్నాడు వైసీపీ పాలనను రాష్ట్రం నుంచి తరిమి తరిమి కొట్టాలని కన్నా పిలుపునిచ్చారు.

## పార్టీకి మన్నవమోహనకృష్ణ రూ.25 లక్షల విరాళం



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చి అటు అమెరికాలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలుగుదేశం పార్టీకి అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ సేవలు అసమాన్యమైనవి అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కొనియాడారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, కష్టకాలంలో అండగా నిలబడటం అభినందనీయమని, నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న మన్నవ మోహనకృష్ణ లాంటి వారికి భవిష్యత్తులో సముచితస్థానం కల్పిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈనెల 27,28 తేదీలలో రాజమహేంద్రవరం వేదికగా నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నాట్స్ మాజీ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ రూ.25 లక్షల చెక్కును అధినేతకు అందజేశారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే టీడీపీకి తనవంతు సేవలందించడం అదృష్టంగా ఉందని అన్నారు. ఆయువుపట్టులాంటి క్రమశిక్షణతో ఉంటూనే చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఏ అసెంబ్లీ అయితే అవమానించబడ్డారో అదే అసెంబ్లీకి చంద్రబాబును ముఖ్యమంత్రిగా పంపించే వరకు అవిశ్రాంతమైన పోరాటం చేస్తానని మోహనకృష్ణ స్పష్టం చేశారు.

---



ఈ నేల 27,28 రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, తెలుగు ప్రజల పసుపు పండగ మహానాడు వేడుకకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పాలడుగు ప్రణీత్ పిలుపునిచ్చారు.

## తేనేటి విందులో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా



తూర్పుగోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలోని అనంతపల్లి గ్రామంలో నల్లజర్ల మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్ నివాసంలో తేనేటి విందులో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ విందులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అడపా నాగేంద్రం, తాళ్ల వెంకటేశ్ యాదవ్, కర్ణ అమర సైదారావు, వినుకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్యాల శ్రీనివాస్, గంధం కోటేశ్వరరావు, రాజుపాలెం మాజీ ఎంపీపీ నర్రా బాబురావు, రాజుపాలెం మాజీ మండల అధ్యక్షులు అంచుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి: కనగాల



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం పోతర్లంకలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ కొల్లూరు మండలం తహాసిల్దార్‌కి పోతర్లంక రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజి ఎంపీపీ కనగాల మధుసూదన్ మాట్లాడుతూ పెనుగాలులకు అరటి, తమలపాకు, పసుపు, మిర్చి, మొక్కజొన్న, జమ, కురకాయల, పంటలు దెబ్బతిన్నాయని, రైతుకి ఎకరాకు లక్షన్నర రూపాయలు నష్ట పోయారని, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం 50,000 రూపాయలు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## టిడ్కో గృహాలకు నారా లోకేష్ సహకారంతో తాగునీటి సరఫరా



మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో నీటిని సరఫరా చేసే మోటార్ల చెడిపోవడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్‌లను పంపించి తాగునీటిని సరఫరా చేశారు. వాటర్ ట్యాంకర్‌ను పంపి, నీటి సరఫరా చేయిస్తున్న నారా లోకేష్ కు టిడ్కో గృహ సముదాయంలోని నివాసితులు ధన్యవాదములు తెలిపారు.





తెనాలి నియోజకవర్గం, కొల్లిపర మండలం, హనుమాన్ పాలెం గ్రామంలో ఇసుక అక్రమ తవ్వకం, అక్రమ రవాణా ను అడ్డుకున్న మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, అనంతరం కొల్లిపర తహసిల్దారు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.



సైకో పాలనలో పోలీసులు రైతులపై, మహిళలపై దౌర్జన్యం, దాడులు చేయటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం దారుణం

- యార్లగడ్డ సుచిత్ర, తెలుగు మహిళా అధికార ప్రతినిధి

## రాష్ట్రపతి,ప్రధాని మోడీ ఎన్టీఆర్‌కి భారత రత్న ప్రకటించాలి: మన్నూర్ అక్బర్ డిమాండ్



విశ్వ విఖ్యాత నటసార్వాబౌమ నందమూరి తారక రామారావుకి భారత రత్న ఇవ్వాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ కేంద్ర ప్రభుత్వంకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మన్నూరు అక్బర్ కడప కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక పౌరునిగా, యాక్టర్‌గా క్రమ శిక్షణతో నడుచుకొంటూ టీడిపిని స్థాపించి తద్వారా ప్రజల ఆకలి దప్పికలను తీర్చే సంక్షేమ పథకాలను దేశానికి పరిచయం చేసి వాటి ద్వారా దేశ ప్రజల ఆకలిని తీర్చిన గొప్ప సంగసంకర్త అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు దేశ రాజకీయాలలో పెను మార్పులు రావడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ గురించి చర్చ జరిపి అన్ని రాజకీయ పార్టీలు మరియు ఎంపిలు భారత రత్న ఇవ్వాలని జేజేలు కొడతార న్నారు. ప్రతి పేదవాడి ఆత్మగౌరం, ఆకలి,భద్రత,మహిళా సాధికారత, రాజకీయ పరిచయం, కులమతాల సామరస్యం కోసం అహర్నిశలు కృషి చేసిన మొదటి వ్యక్తి ఎన్టీఆర్ అని ఇప్పటికైనా రాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ విఖ్యాత నటసార్వాబౌమ నందమూరి తారక రామారావుకి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రాక్షస పాలన మానండి : బాబా ఫక్రుద్దీన్ వలి



గడప గడప కార్యక్రమంలో ఫోటో దిగలేదని మైనార్టీ వర్గానికి చెందిన రఫీ అనే వ్యక్తిపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అధికారులను పురమాయించాడాన్ని అనంతపురం జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని బొమ్మనహాలు మండలం, దర్గాహొన్నూరులో జరిగిన గడప గడప కార్యక్రమంలో మైనార్టీ వర్గానికి చెందిన రఫీ అనే వ్యక్తి ఎమ్మెల్యేతో ఫోటో దిగడానికి నిరాకరిస్తే, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి కక్ష సాధింపు చర్యగా రఫీకి చెందిన హొటల్‌ని తొలగించండని, సంక్షేమ పథకాలు ఆపమని అధికారులకు చెప్పడం వైసిపి ప్రభుత్వము రాక్షస పాలనకు అద్దం పడుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీలపై దాడులు పెరుగుతుండడం చూస్తుంటే వైయస్సార్ పార్టీ ప్రభుత్వం మైనార్టీలపై కక్షతో ఉన్నట్లు కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా మైనార్టీలపై ఇటువంటి దుశ్చర్యలు చేయడం మానుకోవాలని పేర్కొన్నారు.

## ముష్టికుంట్లలో టిడిపి సభ్యత్వ నమోదు



మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని, ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాట్లులో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని తెలంగాణలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మధిర నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైనేని రవికుమార్,రాష్ట్ర నాయకులు మైనేడి జగన్మోహన్ రావు,మధిర రూరల్ కన్వీనర్ మల్నీడి. పుల్లారావు . ముష్టికుంట్ల గ్రామ నాయకులు బంధం హుస్సేన్ బంధం రంగయ్య దుగ్గి. భద్రయ్య జెడ్ల. కృష్ణ, రామారావు .తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి రైతులపై దౌర్జన్యం, దాడులు చేయడం దారుణం: సుచిత్ర



రాజధానికి తమ విలువైన భూములు ఇచ్చిన రైతులను పోలీసులతో దాడులు చేయించడం, దుర్భాషలాడడాన్ని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర తీవ్రంగా ఖండించారు. రాజధానికి భూములు త్యాగం చేసిన వారిపై పోలీసుల ఉక్కుపాదం మోపపోవడం దారుణమని అన్నారు. న్యాయపోరాటం చేస్తూ, నిద్రాహారాలు మానుకొని వైసీపీ పేటీఎం బ్యాచ్‌తో అవమానాలుపడుతూ రైతులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని అన్నారు. ఆర్ 5 జోన్‌లో పేదలకు పట్టాలు ఇస్తామంటూ మరో కొత్త డ్రామాకు వైసీపీ ప్రభుత్వం తెర తీసిందని, రాజధానికి భూములు ఇచ్చిన రైతులపై పక్క జిల్లాలో ఉన్న పేదలను ఉసిగొలిపి ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జగన్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. అమరావతిలో సెంటు పట్టాల పేరుతో రైతుల భూములు వేరే ప్రాంతానికి వారికి కేటాయించే అర్హత ప్రభుత్వానికి ఎక్కడిదన్నారు. పోలీసులు రైతులపై, మహిళలపై దౌర్జన్యం, దాడులు చేయటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ జగన్‌రెడ్డి పార్టీ కార్యకర్తల ప్రవర్తిస్తున్నా రన్నారు. మహిళలను అసభ్య పదజాలంతో దూషించిన డీఎస్పీ పోతురాజును వెంటనే విధుల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి మాదాల రాజ్యాలక్ష్మి(చిన తల్లి)పాల్గొన్నారు.



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పాతర్లపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పూలమాలలు వేసి నివాలర్పించారు.

## బూత్ ఇన్చార్జులు సెక్షన్ ఇన్చార్జిలు నియామకం ద్వారా పార్టీని బలోపేతం చేసుకుందాం



మన పార్టీకి ప్రజలే బలం-బలగం ప్రజాక్షేత్రంలో వైసీపీ చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేసి మరెంత ప్రజాబలం పొందుదాం వార్డు సమావేశాల్లో తెదేపా నాయకుల వ్యాఖ్యానించారు. ధర్మవరం పట్టణంలో 8, 11,12 వార్డ్‌లలో బూతుల వారిగా తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం వార్డు కమిటీలతోను, వార్డ్ ముఖ్య నాయకులతోను తెదేపా నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లి సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉందని అందువల్ల బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకుని ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని. ప్రతి బూత్ స్థాయిలో 50 ఇళ్లకు ఒక సెక్షన్ ఇంచార్జి నియమించుకుని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వారికి తెలియజేయలని అన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య బొమ్మకల్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏడెల్లి లక్ష్మణ్, కుమ్మరి ధర్గయ్య మొండయ్యతో పాటు సందర్శించి రైతులను కలసి వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని కొనుగోలు కేంద్రం బాధ్యుల దృష్టికి వాటి పరిష్కారంకై చర్యలు తీసుకోవాలన్నారు. దాన్యం కోనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారికి నష్టం కలగకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కళ్యాడపు ఆగయ్య ,ఏడెల్లి లక్ష్మణ్, కుమ్మరి ధర్గయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి, మహానాడును విజయవంతం చేయండి: లెనిన్

రాజమండ్రిలో ఈ నెల 27,28న నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మహానాడు బహిరంగ సభకు ఉత్తరాంధ్రలోని గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సిలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయులని టి.ఎన్.టి. యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ కోరారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులంతా ఈ నెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో నిర్వహించే మహానాడుకు తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

- నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# పండగలా మహానాడు : చినరాజప్ప

రాజమహేంద్రవరంలో జరిగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు మహాసభలు ప్రతి కార్యకర్తకు ఒక పండగలా జరుపుకుంటామని దీనిని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త గ్రామీణ స్థాయి నుంచి తరలిరావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి . పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. పెద్దాపురంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూర్యగ్రహంలో ఈ మేరకు ఏర్పాట్లపై విలేకరుల సమావేశంలో శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. 27న తెలుగుదేశం పార్టీ ప్రతినిధి సభ నిర్వహిస్తామని ఆ సమావేశానికి ప్రతి నియోజకవర్గ నుంచి పార్టీ ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ప్రతి నాయకుడి హాజరుకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నమోదు చేసినందున



హాజరుకాని వారికి నోటీసులు జారీ అవుతాయని అందుకని ఆ నోటీసులు జారీ కాకుండా ముందుగానే మహాసభలకు ప్రతి నాయకుడు హాజరు కావాలని ఎమ్మెల్యే చినరాజప్ప పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు గతం లో జరిగిన మహానాడు సభలకు పూర్తి భిన్నంగా మహొన్నత రీతిలో నందమూరి తన్రక రామారావు వంద సంవత్సరాలు జన్మదిన పురస్కరించుకుని నందమూరి తారకరామారావునే స్మరిస్తూ రాజమహేంద్రవరం నిర్వహించనున్న శతజయంతి ఉత్సవాల తెలుగుదేశం పార్టీ మహానాడు మహాసభకు 10 లక్షల మంది కార్యకర్తలు రాష్ట్ర నలుమూలల నుంచి హాజరయ్యేందుకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎమ్మెల్యే చినరాజప్ప చెప్పారు. తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్త తెలుగుదేశం మహాసభలకు హాజరయ్యేందుకు ఒక బాధ్యతగా తీసుకుని మహాసభలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే చినరాజప్ప చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాజా సూరిబాబు రాజు, అడబాల కుమార స్వామి, తోటకోయిరా శ్రీనివాస్, కొత్తిమ్ వెంకట శ్రీనివాస రావు లు పాల్గొన్నారు.

## తెలుగువారి పసుపు పండుగను విజయవంతం చేయాలి



అన్న నందమూరి తారక రామారావు గారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా మన తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహానాడును 28వ తేదిన జరుగు బహిరంగ సభను అందరం ఒక్కటై విజయవంతం చేయవలసిందిగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమైన మాజీ శాసనసభ్యులు బోడే ప్రసాద్.

## 'మహానాడును విజయవంతం చేయండి: చల్లా బాబు



తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో మే 27, 28వ తేదీల్లో జరుగుతున్న మహానాడుకు నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. మహానాడు కార్యక్రమంలో భారీ సంఖ్యలో నాయకులు పాల్గొనాలన్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా మే 27 28 తేదీల్లో నిర్వహించే మహానాడుకు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేద్దామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు సందర్భంగా ఆయన శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే మహానాడుకు మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగు మండలాల నుండి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలిరావాలన్నారు మహానాడుకు వచ్చేవారికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చే ఎన్నికల కోసం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనేక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

## లచ్చయ్యపేటలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు



విజయనగరం జిల్లా లచ్చయ్యపేట శుక్రవారం స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ బేబినాయన పాల్గొన్నారు. బత్తుల శ్రీరాముల నాయుడు(బాలయ్య) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ముందుగా బేబీ నాయన చేతుల మీదగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంజరాపు గుంపస్వామి, బత్తుల ప్రసాద్, చంటి, రమేష్, మనోహర్ నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు అందరూ ఆహ్వానితులే : సామకోటి

సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రిలో జరుగు మహానాడు బహిరంగ సభ కార్యక్రమానికి సత్యసాయి జిల్లాలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంతా పెద్ద ఎత్తున వెళ్లి ఆ మహానాడు బహిరంగ సభను జయప్రదం చేయాలని సామకోటి ఆదినారాయణ పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడుతూ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలకు వేలాది మందితో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వెళ్లాలని, అలాగే నందమూరి తారక రామారావు ఉన్న ప్రేమ, నారా చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకం, మన యువ నాయకుడు నారా లోకేష్ ఉన్నారన్న ధైర్యంతో గత నాలుగు సంవత్సరాలలో జరుగుతున్నటువంటి అన్యాయం అక్రమాల అను చూసి ప్రజలంతా ముందుకు నడుస్తున్నారని 27, 28 తేదీల్లో జరుగు మహానాడు కార్యక్రమానికి దుర్మార్గమైన పరిపాలన చూసి విసిగి వేసారి పోయారని, రానున్నది ప్రజల



పరిపాలన అని కొనియాడారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అలాగే జిల్లాల వారీగా నియోజకవర్గాల వారీగా వెళ్లే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు క్షేమంగా వెళ్లి ఈ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అమ్మినేని కేశవ నాయుడు, ఇన్చార్జ్ బేకరీ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోకులం కిష్టప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు పీట్ల రమణ, బీసీ నాయకులు సుధాకర్ అంజి నాయుడు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

రాజమహేంద్రవరంలో ఈనెల 27, 28 తేదీలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్న మహానాడు కార్యక్ర మానికి గుంతకల్లు నియోజక వర్గం తెలుగు తమ్ముళ్లు శుక్రవారం తరలివెళ్లారు. వారు వెళుతున్న బస్సులకు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలోని మూడు మండలాలు నుంచి బస్సులు, కార్ల లో పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

**ఉరవకొండ నుంచి...**

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నుంచి రాజమండ్రిలో జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి ఉరవకొండ నుండి టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో శుక్రవారం తరలివెళ్లారు. టీడీపీ నాయకులు జండాను ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో టీడీపీ మళ్ళీ అధికారం చేపడుతుందని, తిరిగి మరి ఉరవకొండ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ను గెలిపించుకుంటామన్నారు.

# జగన్ ప్రభుత్వ అనుచిత వైఖరి

ప్రజాస్వామ్యంలో ప తమ రాజకీయ కార్యక్రమాల నిర్వహించుకోవడానికి పార్టీలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. ఏ రాజకీయ పార్టీ అయినా తన విధానాలను ప్రచారం చేసుకోవడానికి, అవతలి పక్షం తప్పులను ఎత్తి చూపడం లో ఎటువంటి తప్పులేదు. అధికార పక్షం అయినా ప్రతిపక్షం అయిన ఇది వర్తిస్తుంది. అయితే విమర్శలు, చర్యలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటే సహేతుకుమనిపిస్తింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్. రాష్ట్రం విడిపోయాక తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా కూడా రాజకీయ సుహృద్భావ వాతావరణం ఉండేది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రాష్ట్ర సీఎం జగన్ ప్రతిపక్షాల ని ఇబ్బంది పెట్టడానికి ఇబ్బంది పెట్టడానికి కుట్రలు, కుతంత్రాలకు పాల్గొనడమే కాకుండా శాడిస్ట్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ విషయంలో జగన్ కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నారనడంలో కించిత్తు అనుమానం కూడా లేదు. రాజధాని అమరావతిలో ప్రజల సొమ్ముతో టిడిపిలో నిర్మించిన ప్రజావేదికను అధికారం చేపట్టగానే కూల్చివేసి తన పాలన ఇలా ఉంటుందని ప్రజలకు జగన్ చెప్పకనే చెప్పారు .ఈ నాలుగేళ్లు కూడా రాష్ట్రంలో పాలన అలానే సాగుతోంది. యువ నేత లోకేష్ యువ గళం కు వస్తున్న స్పందనను, టీడిపి అధినేత చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు వస్తున్న ప్రజలను చూసి వణుకు పుట్టిన జగన్ ప్రతిపక్ష కార్యక్రమాలను అడ్డుకోవడానికి చీకటి జీవో తెచ్చారు. పోలీస్ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ చేస్తున్న అరాచకాలు అన్ని ఇన్ని కాదు. పోలీస్ భద్రత ఏర్పాట్లలో లోపాల వల్ల జరిగిన రెండు దుర్ఘటనలను సాకుగా తీసుకొని ప్రతిపక్షాలు బహిరంగ సభలు , రోడ్ షోలు నిర్వహించుకునే వీలే లేదంటూ తెచ్చి జీవోను కోర్టు రద్దు చేసినా అధికార పక్షానికి సిగ్గుగా అనిపించడం లేదు. ఇప్పుడు రాజమండ్రి సమీపంలోని వేమగిరిలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించుకుంటుంటే జగన్ సర్కార్ ఎక్కడలేని ఆటంకాలు కల్పిస్తోంది. టీడిపి వాళ్ళకు ఆర్టీసీ బస్సులు అద్దెకివ్వరాదని ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు, స్కూలు బస్సులు ఇవ్వడానికి వీల్లేదని ఆపరేటర్లు యాజమాన్యాలను సర్కార్ బెదిరిస్తున్నది. అయితే అయినా మొక్కవోని దీక్షతో ఉన్న పార్టీ శ్రేణులు, సామాన్య ప్రజలు, ముఖ్యంగా యువత ఎలాగైనా మహానాడుకు వెళ్ళి తీరాలన్న కృత నిశ్చయంతో ఉన్నారు. కాలినడకనైన మహానాడు కు చేరుకుంటామని వారు చెప్పదాన్ని చూస్తుంటే వైసీపీ ప్రభుత్వం పై వారికి ఎంతటి వ్యతిరేకత ఉందో స్పష్టం అవుతుంది. అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడి ఆపాలని ప్రయత్నించడం ఎంత మూర్ఖత్వమో మహానాడుకు వచ్చే ప్రజలను అడ్డుకోవాలని చూడటం కూడా అడ్డు అటు వంటి కోవలోకే వస్తుంది. ఈ సందర్భంలో ఒక విషయం గుర్తు చేసుకోవాలి. జగన్ ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొట్టి రాష్ట్ర పర్యటన చేస్తున్నప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఇటువంటి చర్యలు చేపట్టి ఉంటే ఎలా ఉండేదో మనం చేసుకోవాలి. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, అవరోధాలు కల్పించిన మహానాడు సూపర్ సక్సెస్ కాక మానదు.

# మహానాడు వేదిక సాక్షిగా తెలుగు తమ్ముళ్లు ప్రతిన పూనాలి

ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏడాది మే 27- 28 తేదీలలో టిడిపి నిర్వహించే మహానాడు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అతిపెద్ద పండుగ అని చెప్పాలి.ఈ సారి ఎన్ టీ ఆర్ శత జయంతి ఉత్సవాలను రాష్ట్రంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం గర్వకారణం. ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు ఆత్మగౌరవ పరి రక్షణ, అభివృద్ధి సాధన, అవినీతి, పేదరిక నిర్మూలన, దుష్పరి పాలనను దనుమా డటమే లక్ష్యాలుగా తెలుగుదేశం పార్టీని 41 ఏళ్ల నాడు నెలకొల్పారు. ఆయన తరువాత నారా చంద్రబాబు నాయుడు పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా,మానవతా వాదాన్ని మతంగా మార్చుకొని, దుష్పరి పాలకుల పాలన పై దండెత్తు తూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అవిరళ కృషి చేస్తున్నారు. 41 ఏళ్లుగా తెలుగుదేశం ప్రస్థానం ఎన్నో ఆటు పోట్లు,ఎన్నో సంక్షోభాలు,కుట్రలు, కుతంత్రాలు,తట్టుకొని సమున్నతంగా నిలబడిన తెలుగుదేశం పార్టీని అంత మొందించడానికి చెయ్యని కుట్రలు, కుయుక్తులు లేవు. సంక్షోభం ఎదు రైనప్పుడల్లా రెట్టింపు బలంతో ప్రజలకు చేరువై బలపడిందే తప్ప కుట్రలకు, కుమ్మక్కులకు, సంక్షోభాలకు అదరని, బెదరని పార్టీ . ఒక రాజకీయ పార్టీకి ఎన్ని గడ్డు పరిస్థితులు రాకూడదో అన్ని గడ్డు పరిస్థితులు వచ్చినా నిలదొక్కు కున్న పార్టీ. ఆ పార్టీని ఫినిష్ చేస్తానన్న వారు ఫినిష్ అయ్యారు తప్ప తెలుగు దేశానికి ఏమి కాలేదు. పదవుల కోసం, అధికారం కోసం పుట్టిన పార్టీ కాదు తెలుగు ప్రజల కోసం పుట్టిన పార్టీ. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నా, లేకున్నా ప్రజల పట్ల నిర్వహిస్తున్న భాద్యత గురుతర మైనది. ఆవిర్భావం నుండి బడుగు,బలహీన వర్గాలకు నీడ నిస్తున్న పార్టీ.పెత్తందారీ పాలనకు ముగింపు పలికి రాజకీయ ప్రజాస్వామ్యానికి శ్రీకారం చుట్టిన ఘనత తెలుగు దేశానిదే. ఓటమి కూడా పార్టీకి కొత్త ఏమి కాదు.పార్టీ ఆవిర్భావం నుండి అనేక మంది నాయకులు యోధాన,యోధులు పార్టీని వీడినా అదరని,బెదరని పార్టీ. విభజన అనంతరం దిక్కూ మొక్కూ లేకుండా అచేతనంగా నిలిచిన రాష్ట్రానికి ఐదేళ్లలో రెక్కలు,ముక్కలు చేసుకొని దిశ,దశ కల్పించి రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేసింది తెలుగుదేశం ప్రభుత్వం. పడగొట్టిన రాష్ట్రాన్ని పడకుండా భుజం కాచిన నాయకుడు చంద్రబాబు. సిద్ధాంత పరంగా పార్టీకి ఎన్టీఆర్ వేసిన పునాదులు బలంగా వున్నాయి. శ్రమ జీవుల కష్టాన్ని గుర్తించి వారి అభివృద్ధి కై తపించి బూజుపట్టిన బూర్జువా వ్యవస్థలను రూపు మాపీ విప్లవాత్మక విధానాలను పరిపాలనా రంగంలో పాదు గొల్పి సమ సమాజం కోసం పాటుపడిన పార్టీ . తెలుగుదేశం పార్టీకి దేశ వ్యాప్త గుర్తింపు ఉంది. రాష్ట్ర ప్రతిష్టను జాతీయంగానే కాక అంతర్జాతీయంగా ఇనుమడింపజేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి నిరంతరం కృషి చేసిన పార్టీ. సమర్ధ వంత మైన,ఆదర్శవంత మైన పాలన అందించి రాష్ట్రాభివృద్ధికి అంకిత భావంతో అహర్నిశలు పాటుపడ్డ పార్టీ. అధికారంలో వున్నా,లేకున్నా ప్రజా సేవలో ముందుండి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషిచేసిందే తప్ప అధికారాన్ని స్వార్ధ ప్రయోజనాలకు ఉపయోగించుకోలేదు. గత ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం పై విషం కక్కి,ప్రజలకు అబద్దాలు చెప్పి ప్రజలను బురిడీ కొట్టించి అధికారం లోకి వచ్చిన వారు జన జీవితాలను కబళించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. కోటలు దాటే మాటలు,గడప దాటని చేతలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు.నేటి జగన్ రెడ్డి దగా రాజకీయాలపై ధ్వజమెత్తాలి. రాజకీయ ప్రత్యర్థుల వ్యూహాలను పసిగట్టి ఎప్పటికప్పుడు ప్రతి వ్యూహాలు రచించుకోవాలి.పార్టీపై,అధినేత పై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్ని పార్టీకి దూరం చేస్తున్న విధానాన్ని సమర్ధవం తంగా తిప్పికొట్టాలి . పార్టీ ఎప్పుడు సంక్షోభం లో పడినా రెట్టింపు ఉత్సా హంతో పార్టీని ముందుకు నడిపిన చరిత్ర అధినేత చంద్రబాబుది. తెలుగు దేశం పార్టీ తన 22 ఏళ్ల పరి పాలనలో ప్రజలకు,రాష్ట్రానికి మేలుచేసిందే తప్ప స్వార్ధ ప్రయోజనాలకోసం కీడు చెయ్యలేదు. అభివృద్ధి కి, ప్రజా సంక్షేమానికి ప్రణాళికలు వేసిందే తప్ప అవినీతికి ప్రణాళికలు వెయ్యలేదు. రాష్ట్రానికి కీడు చేసినవారు, లూటీ చేసినవారు ఆంధ్రప్రదేశ్ అంటే అంతా మోసం,దగా అన్న భావన ప్రపంచ మంతా కల్పించిన వారు నీతులు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని, ప్రజల్ని చరిత్ర ఎరుగని సంక్షోభంలోకి, సమా జం ఎరుగని భాదల్లోకి నెట్టారు. కావునా తెలుగు తమ్ముళ్లు జనంలో ఉండి దమన పాలకుల దమన కాండ పై ధ్వజమెత్తాలి.విభజన అనంతరం అనాథగా మారిన ఆంధ్రప్రదేశ్ ని కర్తవ్య దీక్ష,మూర్తీభవించిన సమర్థ నాయకత్వమే అన్ని రంగాల్లోనూ అగ్రభాగాన నిలిపింది. పీకల్లోతు కష్టాల్లోనూ నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించు కొని ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేసింది.తెలుగు పార్టీని దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలపై తెలుగు తమ్ముళ్లు తిరగబడాలి. కుటిల రాజకీయాలకు సమాధికట్టాలి. తెలుగు తమ్ముళ్లు మరింత క్రియాశీలంగా వ్యవహ రించాలి. నిరాశ,నిస్పృహ, నిర్లక్ష్యం విడనాడాలి.బూటకపు హామీలతో జనాన్ని బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన వారి దగా పరిపాలన పై మెత్తాలి. నాయకులు,కార్యకర్తలు దృక్పథంలో మార్పు తెచ్చుకోవాలి. దృష్టిని లక్ష్యం వైపు మళ్లించాలి. పయనం గమ్యం వైపు సాగిపోవాలి. మధ్యలో ఎదురయ్యే సమస్యల్ని ఎదిరించాలి. తిరిగి తెలుగు దేశం పార్టీ కి పూర్వ వైభవం తేవడానికి అరమరికలు లేకుండా మహానాడులో చర్చించి సమగ్ర కార్యాచరణకు రూపకల్పన జరగాలి . జనం ఆకాంక్షలకు తగిన విధంగా భవిష్యత్ సవాళ్లకు దీటుగా పార్టీని సంసిద్ధం చేయాలి . ప్రతి నాయకుడు,కార్యకర్త ముందు బేలతనం వీడాలి. ఒక పక్కన ప్రతీకార రాజకీయం రాజ్యమేలుతుంటే తెలుగుదేశం పార్టీ పాత రోజుల్లో వలే మడి గట్టుకొని రాజకీయం చేస్తే పార్టీని బతకనియ్యరు ప్రస్తుత పాలకులు. తెలుగుదేశం పార్టీ అంటే భయం లేకపోవడం వల్లనే వేధింపులతో బెదరగొడుతున్నారు. అనేకమంది ముఖ్యమంత్రులను,ప్రధానమంత్రులను ఢీ కొన్న పార్టీ. తెలుగు దేశం శ్రేణులు ప్రజల్లో అధినేత ప్రతిష్టను పెంచడానికి కృషి జరగాలి 1995 -1999 మధ్య అటువంటి కృషి జరగడం వల్లే 1999 లో తిరిగి పార్టీ అధికారంలోకి వచ్చింది. అధినేత కీర్తి ఆకాశమెత్తున ఉండాలి. ఒకసారి ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక ప్యామిలీ ఆగ్రా వెళ్లారు. అక్కడ తాజ్ మహల్ వద్ద ఒంటె బండి ఎక్కారు.ఆ బండిని నడుపుతున్న కుర్రవాడు ఆఫ్ కహా సే ఆయే అని అడగగా విజయ వాడ అంటూ ఆ దంపతులు చెప్పగా, అవునా చంద్రబాబు నాయుడు అచ్చా అని ఆ కుర్రాడు ఉత్సాహంగా వారి వైపు ఆనందంతో చూసాడు. ఆచ్చర్యం ఏమిటంటే అప్పుడు చంద్రబాబు సియంగా కూడా లేరు. ఉత్తరాదిలో ఓ చిన్న పిల్లవాడికి సైతం ఆంధ్రప్రదేశ్ అనగానే చంద్రబాబు గుర్తుకు రావడం అంటే రాష్ట్ర అభివృద్ధి పై ఆయన వేసిన అభివృద్ధి ముద్ర అని చెప్పాలి.



నీరుకొండ ప్రసాద్

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అమరావతిపై కక్షతోనే సీఎం జగన్ సెంటు పట్టాల నాటకం ఆడుతున్నారు. కనీస వసతులుగా రోడ్లు, కరెంట్ ఏమీ లేకుండా సెంటు పట్టాలు పేదలకు ఇస్తే ఏమీ చేసుకుంటారు. సీఎం పేదలను మోసం చేస్తున్నారు.

- బోండా ఉమామహేశ్వరరావు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు

## మహిళలకు బోట్లు పెడుతూ మహానాడుకు ఆహ్వానం



జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో మహానాడుకు రావాలని గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ శ్రేణులను మహిళలకు బొట్లు పెడుతూ మహానాడుకు ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో రాజమండ్రి వేమగిరి వద్ద తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు అంగరంగ వైభవంగా జరుగుతుందని అందులో ముఖ్యంగా విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు 28వ తేదీన లక్షలాది జన సందోహం మధ్య జరుపుకోవడం అందులో పాలు పంచుకునేందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పిలుపుమేరకు మల్లిశాల గ్రామం నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బయలుదేరి వెళ్లేందుకు ఆహ్వానం పలుకుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు సియాదుల పెద్దకాపు, తోగరు ఏసుబాబు, కానవరెడ్డి శ్రీనివాస్, ఆవాల గణేష్, దుక్క చంటి, చందక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిధికి కోటి రూపాయలు విరాళం అందించిన పైలా



తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా పార్టీ సంక్షేమ నిధికి తన వంతు చేయూతగా కోటి రూపాయలను విరాళంగా అందజేసినట్లు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు గురువారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ని అమరావతిలో కలుసుకుని ఈ విరాళాన్ని చెక్కు అందజేసి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసిన పైలా చంద్రబాబు ఆశీస్సులు పొందారు. పైలా అందిస్తున్న సేవలను, పార్టీ సంక్షేమ నిధికి రూ. 1 కోటి రూపాయలను విరాళంగా అందించడం స్ఫూర్తిదాయకం అంటూ పైలా ప్రసాదరావును చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా బయల ప్రసాదరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, నిత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, సమాజ అభివృద్ధే జీవిత ధ్యేయంగా, రాజకీయ విలువలు కలిగిన దార్శనికులు, ఉమ్మడి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నీ కొనియాడారు. ఆదర్శ ప్రాయులు, తండ్రి ఆశయాలను అందిపుచ్చుకున్న యువ నాయకులు, యువగళం పాదయాత్రతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాకు స్ఫూర్తిదాతనీ, వారి అడుగుజాడల్లో పయనిస్తూ, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి నావంతుగా కృషి చేస్తానని, నా చేయూతగా తెలుగు దేశం పార్టీ సంక్షేమ నిధికి రూ. 1 కోటీ రూపాయలు విరాళం ఇచ్చే అదృష్టం కలిగినందుకు సంతోషిస్తున్నానన్నారు.

# మహానాడుకు తరలిరండి: టీడీపీ



ఈ నెల 27, 28తేదీల్లో రాజమహేంద్రవరంలో జరుగు తెలుగుదేశం పార్టీ మహానాడుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో పల్లా మాట్లాడుతూ మహానాడు రాజమండ్రి లో జరపబోతున్నామని ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వేడుక జరుపుకుంటున్నామని అన్నారు. తెలుగు వారి గొప్పదనం గుర్తింపు తెచ్చిన అన్న ఎన్టీఆర్ అన్నారు. ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని నియంత పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజలు స్వేచ్ఛను మార్పును కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే ది స్వేచ్ఛ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతు ఎన్టీఆర్ ఎవరికి సొత్తు కాదు తెలుగు వారి ఆత్మాభిమానం అని అన్నారు. రాజమండ్రి మహానాడుకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం నియమ నిబంధనలు లేకుండా రాక్షసతత్వంగా వ్యవహరిస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ పతనం ఖాయమన్నారు.

## మహానాడుకి తరలిన దొరవారిసత్రం టిడిపి నాయకులు



తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరగనున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు దొరవారిసత్రం మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం తరలి వెళ్లారు. మండల ప్రధాన కార్యదర్శి పల్లం పర్తి మనోహర్ రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు గోను జకరయ్య, కిషోర్ నాయుడు, మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు వంకా రాఘయ్య, బాబునాయుడు, రవినాయుడు, ప్రసాద్ నాయుడు, రవీంద్రనాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, యువరాజ్ నాయుడు, దార్ల మణి, వెంకటయ్య తదితరులు పలు వాహనాల్లో దొరవారిసత్రం నుంచి తరలి వెళ్లారు.

## తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా..

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పూలబాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడు ద్వారా అరాచక ప్రభుత్వ పాలన ముగింపునకు నాంది పలకాలన్నారు.

## మహానాడును విజయవంతం చేయాలి

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేమగిరిలో నిర్వహించబోతున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం జంగారెడ్డిగూడెం టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మహానాడు కార్యక్రమంలో పాటు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తుండడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కంకిపాడు మండలం, మద్దూరు గ్రామం నందు 'ఇదేం కర్మ - మన రాష్ట్రానికి' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో...తారక రాముని స్ఫూర్తి తో, చంద్రన్న నాయకత్వంలో నేడు ఈ నియంత పాలనపై విసుకేసి, అభివృద్ధి లేక కుంటు పడిన ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతి ఒక్క తెలుగుదేశంతోనే సాధ్యం అని చెప్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రజలకు వివరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మా రాష్ట్రంలో అవిన్ పాల సేకరణను ఇబ్బంది పెట్టేలా ఉన్న అమూల్ సంస్థను వెంటనే అడ్డుకోవాలి. సహకార సంఘాల అనారోగ్యకరమైన పోటీ సృష్టిస్తోంది. రాష్ట్రంలో ఉన్న పాల కొరత నేపథ్యంలో అమూల్ చర్యలు వినియోగదారులను ఇబ్బందులు కలిగిస్తాయి. - స్టాలిన్, తమిళనాడు ముఖ్యమంత్రి

# ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ఏకమవుతున్న విపక్షం!

**కేజ్రీవాల్‌కు ఇప్పటికే పలువురుమద్దతు**

**కాంగ్రెస్‌తో చర్చలకు అపాయింట్‌మెంట్ కోరిన ఆప్**

ఢిల్లీ సర్వీసుల ఆర్డినెన్స్ వివాదం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చేందుకు ఈ ఆర్డినెన్స్ ఒక ఆయుధంగా ఉపయోగపడనుంది. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాలను కూడగట్టడంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పలు పార్టీల నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. బిజెపి ప్రభుత్వం ఆమోదించిన "అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధ" ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పార్లమెంటులో పార్టీ మద్దతు కోరేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అధినేత రాహుల్ గాంధీని కలవనున్నారు. బిజెపి ప్రభుత్వం ఆమోదించిన ఆర్డినెన్స్ సమాఖ్య నిర్మాణంపై సాధారణ దాడి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా ఆయన కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించే అవకాశం ఉంది.

"బీజేపీ ప్రభుత్వం ఆమోదించిన అప్రజాస్వామిక, రాజ్యాంగ





విరుద్ధమైన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పార్లమెంటులో కాంగ్రెస్ మద్దతు కోరడానికి, సమాఖ్య నిర్మాణం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సాధారణ దాడి గురించి చర్చించడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీని కలవడానికి ఈ ఉదయం సమయం కోరానని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. కేంద్రం ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఓడించడానికి అన్ని బిజెపియేతర పార్టీల మద్దతును ఆప్ కోరింది. ప్రతిపక్ష పార్టీలకు ఇది "అగ్ని పరీక్షకు సమయం" అని, వారు కావాలనుకుంటే దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకుకలిసి రావాలని అన్నారు. .బిజెపికి వ్యతిరేకంగా పార్లమెంటులో మద్దతు కోరుతూ వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలను కూడా ఆప్ అధినేత కలిశారు. పలువురు ఆయనకు మద్దతు తెలిపారు. ముంబైలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో కేజ్రీవాల్ భేటీ అయ్యారు. ఈ అంశంపై ప్రతిపక్షాల ఐక్యత కోసం తన మద్దతు పొందాలని పవార్‌కు పిలుపునిచ్చారు. కేజ్రీవాల్ మద్దతు కోరుతూ గత ఐదు రోజులుగా సమావేశమైన ఐదవ నేత పవార్. ఈ అంశంపై విపక్ష శ్రేణుల్లో ఐక్యత కోసం కాంగ్రెస్‌తో పాటు బిజూ జనతాదళ్ నాయకత్వంతో మాట్లాడతానని పవార్ సూచించారు. ఆప్ అధినేత ఆదివారం నాడు ఢిల్లీలో బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆయన డిప్యూటీ తేజస్వి యాదవ్‌ను కలిశారు. ఆయన మంగళవారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కలిశారు. ఆ తర్వాత బుధవారం శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరేతో సమావేశమయ్యారు. కేజ్రీవాల్‌కు ఇప్పటికే ఉద్ధవ్ ఠాక్రే, మమతా బెనర్జీ, నితీష్ కుమార్ మరియు డిప్యూటీ తేజస్వీ యాదవ్‌ల మద్దతు ఉంది.

## సత్యేందర్ జైన్‌కు మధ్యంతర బెయిల్



ఢిల్లీ మాజీమంత్రి, ఆప్ నాయకుడు సత్యేందర్ జైన్‌కు శుక్రవారం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆరోగ్య కారణాల రీత్యా వైద్య సేవలందుకునేందుకు ఆయనకు ఆరువారాల పాటు ఈ బెయిల్ మంజూరైంది. గతేడాది మే నెలలో మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఆయన్ని అరెస్టు చేసినప్పటి నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. అనుమతి లేకుండా ఢిల్లీ విడిచి వెళ్లరాదని, మీడియా ముందు ఎలాంటి ప్రకటన చేయకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. జైలు శిక్ష అనుభవిస్తున్న సత్యేందర్ జైన్ వైద్య రికార్డులను సమర్పించాలని కోరుతూ తనకు నచ్చిన ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. గురువారం జైల్లో ఆయన కుప్పకూలిపోవడంతో ఢిల్లీలోని లోక్‌నాయక్ జై ప్రకాష్ నారాయణ్ (ఎల్ఎన్‌జేపీ) ఆస్పత్రిలో చేర్చారు. ఆరోగ్యం క్షీణించడంతో ఐసీయూలో చేర్చారు. శ్వాస సమస్యల కారణంగా లోక్ నాయక్ జై ప్రకాష్ నారాయణ్ (ఎల్ఎన్‌జెపి) ఆసుపత్రికి తరలించారని ఆప్ తెలిపింది. మాజీ మంత్రి ఆస్పత్రికి వెళ్లడం వారం రోజుల్లో ఇది రెండోసారి. అతని లాయర్ ప్రకారం, సత్యేందర్ జైన్ కస్టడీలో ఉన్నప్పుడు దాదాపు 35 కిలోల బరువు తగ్గాడు.

## రూ. 75 నాణెం విడుదల చేయనున్న మోదీ

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి గుర్తుగా 75 రూపాయల నాణెం విడుదల చేయనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఈ స్మారక నాణెం 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకునే భారతదేశానికి జ్ఞాపక చిహ్నంగా ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆవిష్కరిస్తారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేక రూ.75 నాణేనికి ఒక వైపు అశోక స్తంభం సింహ రాజధాని, దాని కింద 'సత్యమేవ జయతే' అని ఉంటుంది. రూ. 75 కాయిన్ 35 గ్రాముల బరువుండే నాణాన్ని నాలుగు ఖనిజాల మిశ్రమంతో తయారు చేశారు. నాణేనికి రూపాయి చిహ్నం, లయన్ క్యాపిటల్ కింద రాసిన అంతర్జాతీయ అంకెలలో 75 డినామినేషన్ విలువ కూడా ఉంటుంది.

## సోనియా, రాహుల్, ప్రియాంకల పిటిషన్ కొట్టివేత



ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీకి సంబంధించిన వ్యవహారంలో తమ అసెస్‌మెంట్లను సాధారణ మదింపు కాకుండా సెంట్రల్ సర్కిల్‌కు బదిలీ చేయాలన్న ఆదాయపు పన్ను శాఖ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా వేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సంజయ్ గాంధీ మెమోరియల్ ట్రస్ట్, జవహర్ భవన్ ట్రస్ట్, రాజీవ్ గాంధీ ఫౌండేషన్, రాజీవ్ గాంధీ ఛారిటబుల్ ట్రస్ట్, యంగ్ ఇండియా, ఆమ్ ఆద్మీ పార్టీ ఇలాంటి చట్టపరమైన సమస్యలను లేవనెత్తిన వేర్వేరు పిటిషన్లను కూడా కోర్టు తిరస్కరించింది. 2018-19 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి తమ కేసులను సెంట్రల్ సర్కిల్‌కు బదిలీ చేయాలని ఆదాయపు పన్ను ప్రిన్సిపల్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వును గాంధీజీలు సవాలు చేశారు. సెంట్రల్ సర్కిల్‌లు పన్ను ఎగవేతలను తనిఖీ చేయడం తప్పనిసరి. సోదాల సమయంలో దర్యాప్తు విభాగం సేకరించిన ఆధారాలను వారు స్వాధీనం చేసుకుంటారు. "పిటిషనర్ల అంచనా చట్టం ప్రకారం సెంట్రల్ సర్కిల్‌కు బదిలీ చేయబడింది. ప్రస్తుత రిట్ పిటిషన్లను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తులు జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దినేష్ కుమార్ శర్మలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరిస్తూ పేర్కొంది.

## ఈసారి సాధారణ వర్షపాతం



ఈ ఏడాది రుతుపవనాలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు దేశం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు జీవనాధారం, ఆసియాలో మూడవ అతిపెద్దది, దాదాపు 70% వర్షాన్ని పొలాలకు నీరు పెట్టడానికి, రిజర్వాయర్లు, జలాశయాలను రీఛార్జ్ చేయడానికి అందిస్తుంది. ఎల్ నినో వాతావరణ దృగ్విషయం ఆవిర్భవించినప్పటికీ 2023లో భారతదేశంలో సాధారణ వర్షపాతం వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రభుత్వ వాతావరణ కార్యాలయం శుక్రవారం తెలిపింది. దేశంలోని దాదాపు సగం వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యం లేదు. అనేక పంటలను పండించడానికి వార్షిక జూన్-సెప్టెంబర్ వర్షాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా జూన్ 1 నాటికి కేరళ రాష్ట్రం దక్షిణ కొనపై కురిసే వర్షాలు, సెప్టెంబర్ నాటికి తిరోగమనం చెందుతాయి. ఈ సంవత్సరం దీర్ఘకాలిక సగటులో మొత్తం 96% వరకు ఉంటుందని భారత వాతావరణ శాఖ సీనియర్ అధికారి పాయ్ అంచనా వేస్తున్నారు. గోధుమ, బియ్యం మరియు పంచదార ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు మరియు పామాయిల్, సోయాయిల్ మరియు పొద్దుతిరుగుడు నూనె యొక్క అతిపెద్ద దిగుమతిదారు.

## రాహుల్ పాస్‌పోర్టుకు కోర్టు ఎన్ఓసీ

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి మూడేళ్లపాటు 'సాధారణ పాస్‌పోర్టు' జారీ చేసేందుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) మంజూరు చేసింది. ఎంపీగా అనర్హత వేటు పడిన తర్వాత తన దౌత్య పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేసిన అనంతరం రాహుల్ గాంధీ కోర్టును ఆశ్రయించారు. ఆయన దరఖాస్తును పాక్షికంగా అనుమతిస్తున్నామని, 10 సంవత్సరాలు కాదు, మూడు సంవత్సరాలకే అనుమతిస్తున్నామని న్యాయమూర్తి రాహుల్ గాంధీ తరపు న్యాయవాదికి చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

చైనా, రష్యా మధ్య ఆధునిక సహకారాన్ని విస్తరించాలి. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మెరుగుపర్చుకోగలం. బహుపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి. బ్రిక్స్, జీ-20, షాంఘై సహకార సంఘం గురించి సహకరించుకోవాలి. - జిన్‌పింగ్, చైనా అధ్యక్షులు



# రష్యా గెలవడం కల్ల: అమెరికా

## దీర్ఘకాల యుద్ధానికి మాస్కో సన్నద్ధం

ఉక్రెయిన్‌లో రష్యా గెలవలేదని అమెరికా చెబుతోంది. మాస్కో సుదీర్ఘ యుద్ధాన్ని ముందుకు చూస్తోంది. రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో యుద్ధం దశాబ్దాల పాటు పోరాటాలు మరియు సంధితో కొనసాగే అవకాశం ఉందని అన్నారు.

ఉక్రెయిన్ పోరాటంతో రష్యా విజయం సాధించడం కల్ల అని అమెరికా అత్యున్నత స్థాయి సైనికాధికారి అభిప్రాయపడ్డారు. ఇదేదో తాము తేలికగా చెబుతున్నది కాదని ఆయన అన్నారు. 'ఈ యుద్ధ ఫలితం రష్యాకు అనుకూలంగా ఉండ'దని ఆయన ఘంటాపథంగా చెప్పారు. ఎప్పటికైనా కైవ్ భూభాగం నుంచి మాస్కో దళాలు వెనక్కి తగ్గవలసిందేనని ఆ అధికారి పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని చిన్న పట్టణం బఖ్ముట్ కోసం దాదాపు తొమ్మిది నెలలుగా రష్యా పోరాడుతూనే ఉన్నది. అక్కడ పోరాటం చూస్తుంటే



రష్యా దళాల పరిస్థితి మూడు అడుగులు ముందుకు ఆరడుగుల వెనక్కి అన్నట్టుగా ఉంది. ఉక్రెయిన్‌కు అమెరికా, దాని మిత్రదేశాలు అందిస్తున్న సాయంపై కైవ్ ఎంతో ఆశలు పెట్టుకుంది. ఈ ఆయుధాలు, వాటి శిక్షణ కోసం బ్రిటన్, నాటో దేశాలు అందిస్తున్న సహకారానికి కైవ్ కృతజ్ఞతలు తెలుపుతోంది. వాషింగ్టన్‌లోని పెంటగాన్‌లో ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ ఆన్‌లైన్ సమావేశం తర్వాత సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డిఫెన్స్ సెక్రటరీ లాయిడ్ ఆస్టిన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ జనరల్ మార్క్ మిల్లీ పాల్గొన్నారు. కైవ్‌లో ప్రభుత్వాన్ని పడగొట్టడం సహా రష్యా అసలు వ్యూహాత్మక లక్ష్యాలు సైనికపరంగా సాధించలే'వని మిల్లీ చెప్పారు. ఉక్రెయిన్‌లో వందల వేల మంది రష్యన్ సైనికులు కూడా ఉన్నారు. అయినంత మాత్రాన మాస్కో దళాలకు కోల్పోయిన అన్ని భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం అసాధ్యమని మిల్లీ అభిప్రాయపడ్డారు. 'అంటే పోరాటం కొనసాగుతుంది. అది రక్తపాతంగా ఉంటుంది. ఏదో ఒక సమయంలో, ఇరుపక్షాలు పరిష్కారానికి చర్చలు జరుపుతాయి లేదా వారు సైనిక నిర్ణయానికి వస్తా'రని ఆయన అన్నారు. కాగా, రష్యా యుద్ధం దశాబ్దాల పాటు కొనసాగే అవకాశాలున్నాయని రష్యా మాజీ అధ్యక్షుడు, వ్లాదిమిర్ పుతిన్‌కు కీలక మిత్రుడు, ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధం దశాబ్దాలుగా కొనసాగవచ్చని అన్నారు.

## యుఎస్ నెట్‌వర్క్‌లపై చైనా కన్ను

### అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ హెచ్చరిక




అమెరికాలోని క్లిష్టమైన మౌలిక సదుపాయాలపై చైనీస్ ప్రాయోజిత హ్యాకింగ& గ్రూప్ దాడులు చేస్తోందని అమెరికా అనుమానిస్తోంది. చైనా హ్యాకింగ్ గ్రూప్ అటువంటి నెట్‌వర్క్‌లపై గూఢచర్యం చేస్తోందని పరిశోధకులు కనుగొన్న తర్వాత. చమురు, గ్యాస్ పైప్‌లైన్లు,రైలు వ్యవస్థలు సహా కీలకమైన యునైటెడ్ స్టేట్స్ మౌలిక సదుపాయాలపై చైనా సైబర్‌టాక్‌లను ప్రారంభించగలదని యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. అమెరికాలో సైనిక, ప్రభుత్వ లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని చైనా సైబర్‌స్పియోనేజ్ ప్రచారం చేసినట్లు ఈ వారం ప్రారంభంలో ఒక బహుళజాతి హెచ్చరించింది. గ్యాస్ పైప్‌లైన్లు, రైలు వ్యవస్థలు సహా యునైటెడ్ స్టేట్స్‌లోని క్లిష్టమైన మౌలిక సదుపాయాల సేవలకు అంతరాయం కలిగించే సైబర్‌టాక్లను చైనా దాదాపుగా ప్రయత్నించే దశలో ఉందని యుఎస్ ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ అంచనా వేస్తోం'దని విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ అంశంలో ప్రభుత్వం, నెట్‌వర్క్ డిఫెండర్లు అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని ఆయన అన్నారు.

## పాక్‌లో 16 మంది పౌరులపై సైనిక విచారణ

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు తర్వాత ఈ నెలలో హింసాత్మక నిరసనల్లో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న 16 మంది పౌరులను లాహెూర్‌లోని కోర్టు విచారణ కోసం సైన్యానికి అప్పగించింది.

గురువారం అప్పగించిన అనుమానితులను తమ కోర్టుల్లో విచారించనున్నట్లు మిలిటరీ తెలిపింది. ఈ న్యాయస్థానాలను ప్రధానంగా దేశ శత్రువులను విచారించడానికి ఉపయోగిస్తారు. ఇమ్రాన్‌ను మే 9న అరెస్టు చేశారు. నిరసనగా ఆయన మద్దతుదారులు నగరాల్లో విధ్వంసం సృష్టించారు. భవనాలకు నిప్పంటించారు. రోడ్లను అడ్డుకున్నారు. సైనిక స్థావరాల వెలుపల పోలీసులతో ఘర్షణ పడ్డారు. ఇందులో తొమ్మిది మంది మరణించారు.

## ఫస్ట్ రిపబ్లిక్‌లో ఉద్యోగుల తగ్గింపు

వాల్ స్ట్రీట్ దిగ్గజం జేపీ మోర్గాన్ చేజ్ ఈ నెలలో ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్‌ను కొనుగోలు చేసిన తర్వాత ఉద్యోగాలను తొలగిస్తోంది. ఫస్ట్ రిపబ్లిక్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 1,000 పాత్రలు లేదా 15% మంది కోత పెట్టనున్నట్లు తెలిసింది. ఈ వారం కూడా మరో సమస్యాత్మక రుణదాత యుఎస్ యూనిట్‌ను కొనుగోలు చేసిన ఫస్ట్ సిటిజన్‌లు ఉద్యోగ కోతలను ప్రకటించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో యుఎస్ ప్రాంతీయ బ్యాంకుల్లో సమస్యలు మరింత విస్తృతమైన సంక్షోభం గురించి భయాలు రేకెత్తించాయి. బ్యాంక్‌లో ఉద్యోగుల




తగ్గింపుపై మోర్గాన్ సంస్థ అంగీకరించింది. ఎంతమందిని తగ్గించనున్నదో చెప్పలేదు. బాధిత ఉద్యోగులు 60 రోజులపాటు చెల్లింపు, ప్రయోజనాలు అందుకుంటారు. అలాగే ఒక ప్యాకేజీతో పాటు మొత్తం చెల్లింపు, ఇతర ప్రయోజనాలు అందుకుంటారు.

## మొసళ్ల చేతిలో వ్యక్తి హతం

కంబోడియాకు చెందిన వ్యక్తిని తన కుటుంబానికి చెందిన సరీసృపాల పొలంలోని ఆవరణలో దాదాపు 40 మొసళ్లు శుక్రవారం ఓ వ్యక్తిని చంపాయని పోలీసులు తెలిపారు. 72 ఏళ్ల వృద్ధుడు గుడ్లు పెట్టిన బోనులోంచి మొసలిని బయటకు తీయడానికి ప్రయత్నిస్తుండగా, అతను ఉపయోగిస్తున్న కర్రను పట్టుకుని లోపలి పధాన సమూహం అతని చుట్టూ చేరి, అతని శరీరాన్ని ముక్కలు చేసి, సీమ్ రీప్‌లోని పొలం వద్ద ఉన్న కాంక్రీట్ ఆవరణను రక్తంతో కొట్టుకుపోయింది. "అతను గుడ్లు పెట్టే పంజరం నుంచి మొసలిని బయటకు తీసే క్రమంలో అతన్ని లోపలికి లాగేసింది. పక్కనే ఉన్న మరో 40 మొసళ్లు అతనిపై ఒక్కసారిగా దాడి చేశాయి.

## చైనాలో మళ్లీ కొవిడ్ పంజా..

కరోనా వైరస్ పుట్టినిల్లు చైనాలో మరోసారి మహమ్మారి కోరలు చాచుతోంది. కొవిడ్ కొత్త వేవ్ కారణంగా గత కొన్ని రోజులుగా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. జూన్ చివరి నాటికి ఈ తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరి వారానికి 6.5కోట్ల కొత్త కేసులు నమోదయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ మేరకు డ్రాగన్ దేశంలో కరోనా ఉద్ధృతిపై అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా చైనాలో ఏప్రిల్ నుంచి రోజువారీ కేసుల సంఖ్య పెరుగుతోంది. మే చివరి నాటికి వారానికి 4 కోట్ల కేసులు నమోదయ్యే అవకాశముందని స్థానిక వైద్య నిపుణులు చెప్పినట్లు ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక జూన్ చివరి నాటికి వారానికి 6.5కోట్ల మంది వైరస్ బారిన పడే ప్రమాదమున్నట్లు అంచనాలు వెలువడ్డాయి.

## ఎయిర్‌పోర్టులో 'మత్తు' దంపతులకు అసభ్యప్రవర్తన, జరిమానా

మాంచెస్టర్ విమానాశ్రయంలో క్రీట్‌కి వెళ్లే విమానంలో ఐదు గంటల పాటు వోడ్కా తాగి తమ బిడ్డను అసభ్యంగా కొట్టి చంపిన జంటపై విచారణ.జరిమానా విధించారు. మీడియా నివేదిక ప్రకారం 27 ఏళ్ల బెత్ జోన్స్, ఆమె భాగస్వామి 30 ఏళ్ల కీరన్ కున్నా మద్యంమత్తులో ఎయిర్‌లైన్ సిబ్బందితో మాటల యుద్ధానికి దిగి దుర్భాషలాడారు. గ్రేటర్ మాంచెస్టర్‌లోని అష్టన్-అండర్-లైన్‌కు చెందిన మాజీ నర్సు అయిన మహిళ తన బిడ్డను కింద పడేసి విమానం నుంచి బయటకు తన్నింది.

## జెలెన్స్కీ హాలిడే హౌస్‌కు రష్యా వేలం

రష్యా ప్రభుత్వం ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న దండయాత్రకు ఆర్థిక సహాయం చేయడానికి ఉక్రేనియన్ ప్రెసిడెంట్ జెలెన్స్కీ యొక్క వెకేషన్ ప్రాపర్టీని విక్రయించడం ద్వారా నిధులను ఉపయోగించాలని యోచిస్తోంది. క్రిమియాలోని జెలెన్స్కీ ఫ్లాట్ సహా పలు ఆస్తుల జాతీయీకరణను క్రిమియా నాయకుడు ప్రకటించారు. సుమారు 800,000 డాలర్ల విలువ చేసే ఈ ఆస్తి రష్యా యుద్ధ ప్రయత్నాలకు మద్దతుగా వేలం వేయాలని తలపెట్టారు.